## శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల దృశ్యాలు..







## వాహనాలపైన రాజకీయపరమైన చిత్రాలు, ప్రకటనలు ఉండరాదు

**ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**




**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్.** ప్రభుత్వానికి సంబంధించిన అన్ని వాహనాలపై ఎలాంటి రాజకీయ చిత్రాలు, లోగోలు, గుర్తులు ఉండరాదని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం చిత్తూరు పరిధిలోని ప్రభుత్వ సంస్థల వాహనాలైన 108, 104, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, ఇంటింటికి రేషన్ సరఫరా చేసే వాహనాలను తనిఖీ చేశారు. అన్ని వాహనాలను నగరపాలక సంస్థ వాహనాల షెడ్డుకు తెప్పించి వాహనాలపైన ఉన్న లోగోలను, చిత్రాలను మూసి ఉంచారా లేదా అని పరిశీలించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎంసీసీ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. వాహనాలపై ఎక్కడా రాజకీయ పరమైన అంశాలు కనిపించరాదన్నారు. అన్ని వాహనాలను రప్పించి పరిశీలించాలని, వివరాలను నమోదు చేయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:**జిల్లాకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసి, పీ.ఓ, ఏపీఓ ల శిక్షణ కొరకు వినియోగించనున్న వివిప్యాట్ లను అత్యంత జాగ్రత్తగా సంబంధిత అధికారులు స్ట్రాంగ్ రూంకు తరలించి శిక్షణ నిమిత్తం వాడాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గానికి గాను 5 మరియు తిరుపతి నియోజక వర్గానికి గాను 10 వెరసి మొత్తం 15 వివిప్యాట్ లు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కొరకు రీప్లేస్మెంట్ కింద ఈవిఎం గోడౌన్ నుండి సంబంధిత అధికారులు అత్యంత కట్టుదిట్టమైన విధంగా స్ట్రాంగ్ రూం కు నేరుగా తీసుకెళ్లి భద్ర పరచాలని కలెక్టర్ తెలిపారు.గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. బందోబస్తు 24గంటలు యధావిధిగా కొనసాగాలని సూచించారు. అనంతరం కలెక్టర్ గారు ఇన్స్పెక్షన్ రిజిష్టర్ లో సంతకం చేశారు.ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత, తదితర ఏర్పాట్ల పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి కోదండ రామిరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి వర్సిటీలో జ్యోతిష్య, వాస్తు విభాగం ద్వారా ఫలభా పరీక్షణం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం జ్యోతిష వాస్తు విభాగం ద్వారా బుధవారం ప్రత్యేకించి మార్చి 20వ తేదీన అనగా సాయన మేషరాశిలో సూర్యుని స్థితి భూమధ్యరేఖంలో ఉంటుంది. ఈ విధంగా ఉన్నప్పుడు ఏ ప్రదేశంలో అయితే జీరో అక్షాంశం ఉంటుందో అక్కడ మధ్యాహ్న నీడ అనేది రాకుండా ఉంటుంది. అక్షాంశములు కలిగిన దేశాలు ఏవైతే ఉన్నాయో వాటిలో మధ్యాహ్నం కాలంలో నీడ ఏదైతే ఉందో దాని ద్వారా ఆ దేశ అక్షాంశ సాధనం చేయడం జరుగుతుంది. దీని ద్వారా స్పష్టమైనటువంటి దిక్కుని మనం కనుగొనడానికి సులభం అవుతుంది. ఈ విషయా లన్నిటిని జ్యోతిష శాస్త్రంలో ఉన్న సిద్ధాంత గ్రంథాలు ఏవైతే ఉన్నాయో వాటిలో వివరించడం జరిగింది. ప్రత్యేకించి సూర్య సిద్ధాంత గ్రంథంలో సూర్యుని స్థితి, అక్షాంశ జ్ఞానం, భూమధ్యరేఖకు సంబంధించిన విషయాలను చాలా ప్రమాణికంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటువంటి పరీక్షణ కార్యక్రమాన్ని ప్రప్రథమంగా విశ్వవిద్యాలయంలో నిర్వహించడం జరిగిందని, దీని ద్వారా జ్యోతి శాస్త్రంలో ఉన్నటువంటి వైజ్ఞానికతను అందరికీ తెలియజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య విభాగం వరిష్టాచార్యులు ప్రొ.రాధాకాంత ఠాకూర్, ప్రొ.శ్రీపాదభట్, ప్రొ. ఉన్నికృష్ణ నంబియాదిరి, విభాగ్ అధ్యక్షులు ప్రొ.కృష్ణేశ్వర ఝా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ వినియోగదారులకు ప్రభుత్వ విజ్ఞప్తి

**తిరుపతి మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ నెట్‌వర్క్‌లోని అన్ని బాక్సలు సస్పెండ్ చేయబడినట్లు ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ విభాగం తరపున రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని సంబంధిత ఎల్ ఎం ఓ లు ఎం ఎస్ ఓ లు కస్టమర్‌లకు తెలియజేయడం తో పాటు, ఇమేజ్ వెర్షన్ అప్‌గ్రేడేషన్ యొక్క సాంకేతిక సమస్యను పరిష్కరించడంలో వారి సహకారాన్ని కోరినట్లు ఎన్నికల సంఘం యొక్క మోడల్ ప్రవర్తనా నియమావళిని అనుసరించడానికి సమస్యను పరిష్కరించడానికి యుద్ధ ప్రాతిపదికన పని చేస్తున్న ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ సాంకేతిక బృందం తదుపరి 48 గంటల్లో అప్‌గ్రేడేషన్ కార్యకలాపాలను పూర్తి చేయడం జరుగుతుదన్నారు.ద

## ప్రాచ్య పరిశోధన సంస్థ అపూర్వ సాంస్కృతిక కేంద్రం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఓ ఆర్ ఐ ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్మెంట్ , బెంగుళూరు, డైరెక్టర్ ఆచార్య రాకేశ్ మోహన్ జోషి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపూర్వ తాళపత్ర సంపద తనని ఆశ్చర్య చకితుని చేసిందని, భారతీయ సంస్కృతి ఒక చోట రాశి పోసినట్లుగా గ్రంథాలయం వుందన్నారు. గ్రంథాలయంలోకి వివిధ లిపులను పరీక్షించి కన్నడ తాళపత్రాన్ని చదివి ఆనందాన్ని వ్యక్తం చేశారు. సంస్థ సంచాలకులు ఆచార్య పి సి వెంకటేశ్వర్లు, రీసెర్చి డెవలప్ మెంట్ డీన్ ఆచార్య విజయభాస్కర రావు వీరికి సంస్థ ప్రాముఖ్యతను వివరించారు.



## ఆకట్టుకున్న అన్నమయ్య కీర్తనలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ప్రముఖ గాయకులు ఆదిగురు స్వామి ఆలపించిన అన్నమయ్య కీర్తనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రామచంద్ర పుష్కరిణి లో ప్రతిరోజు సాయంత్రం టీటీడీ వారు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం ప్రముఖ గాయకులు ఆదిగురు స్వామి అన్నమయ్య కీర్తనలను లయబద్ధంగా ఆలపించారు. వీరి గాత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గాయకులు ఆదిగురుస్వామిని ఘనంగా అసత్కరించారు. కీబోర్డు రవి, తబల కోదండ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం, సభ్యులు సురేష్ స్వామి, కొండే చెంగారెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.



మొదటిపేజీతరువాయి....

## పక్కా ప్రణాళికతో విధులు నిర్వర్తించాలి

బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ నోడల్ అధికారిగా వారికి కేటాయించిన విధులపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఆకళింపు చేసుకొని అప్రమత్తంగా నోడల్ అధికారులు వ్యవహరించాలని సూచించారు. సి – విజిల్ లో అందిన ఫిర్యాదులు ఎన్నికల సంఘం సూచించిన 100 నిమిషాల్లో పరిష్కరించాలి అని సూచించారు. ఎంసిసి ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని, తప్పని సరిగా చర్యలు ఉంటాయని, అధికారులు అందరూ ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలి అని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యంలో రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎటు వంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించరాదని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి లిక్కరు, ఓటర్లను ప్రభావితం చేసే పలు రకాల వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటుతో సరిహద్దు ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన చెక్ పోస్టులు ఉన్న చోట వెబ్ కాస్టింగ్ ద్వారా ఈ సిఇ, సిఈఓ ఏపీ, జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ నిరంతర పరిశీలన ఉంటుందని తెలిపారు. కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఎన్నికలకు సంబందించిన వివిధ అంశాలపై వాటి టైం లైన్ చార్ట్ పై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కులశేఖర్, ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రగతి



**కోట, మేజర్‌న్యూస్**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతితో పాటు యువతకు బంగారు భవిష్యత్తు కావాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకి ఓ ట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కోటలో మీడియాతో మాట్లాడుతూ అమ లు కు సాధ్యం కానీ వాగ్దానాలతో వైకాపా ప్రభుత్వం ఒక్క ఛాన్స్ నినాదంతో అధికారంలోకి వచ్చిందన్నారు. రాజకీ యాల్లో 40 ఏళ్లు సుదీర్ఘ అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యపడు తుందని చెప్పారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. రాష్ట్రంలో విధ్వంసాలు ఆగాలంటే మరలా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు.

## నారా లోకేష్ కు ఘన స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఘన స్వాగతం లభించింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికి ఘనంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నారా లోకేష్ రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారయణ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ముఖ్య నాయకులను కలసిన కోనేటి ఆదిమూలం



టీడీపీ నాయకులను కలిసిన ఆదిమూలం

**వరదయ్యపాళ్యం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెంలోని టీడీపీ సీనియర్ నాయకుడు, వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ పన్నెం బాలసుందరం స్వగృహం నందు, టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొందరి ముఖ్య టీడీపీ నాయకులను కోనేటి ఆదిమూలంకు పరిచయం చేశారు. ఇందిరానగర్ లోని జయచంద్రనాయుడు నాగభూషణం నాయుడు ఇళ్లకు వెళ్లి వారిని కూడా ఆదిమూలం కలవడం జరిగింది. కదూరులోని ముఖ్యలను ఆదిమూలం కలిశారు.ఇలా ఒక్కో ఊరిలోని ముఖ్యలను కలుపుకుంటూ,త్వరలో అం దరిని కలిసే విధంగా ప్రణాళిక రూపొం దిచుకుంటానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోనేటి ఆదిమూలం మాట్లా డుతూ తన గురించి చంద్రబాబు రాజ మండ్రి,జీడీ నెల్లూరు,ఇతర కొన్ని సభలలో తనకు జరిగిన అన్యాయం గురించి స్వ యానా చంద్రబాబునాయుడు మాట్లాడటం జరిగింది అన్నారు.ప్రతి గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం ,బీజే పీ,జనసేన కార్యకర్తలను కులుపుకొని,తన అభిమానులను కలుపు కొని ముందుకెళ్లి, చంద్రబాబును ముఖ్యమ ంత్రిని చేయడానికి తన శక్తి వంచన లే కుండా కృషి చేస్తానని తెలిపారు.గతంలో కూడా సత్యవేడు నియోజకవర్గంలోని అనే క ప్రాంతాల్లో ఎస్సి,ఎస్టి కేసులు,వివాదాలు తన ద్రుష్టికి వచ్చినపుడు ఎక్కడకూడా వా రిపై కేసులు పెట్టించకుండా,వారితో మా ట్లాడి సర్ది చెప్పి,కేసులతో ఇబ్బంది పడ కూడదు అని చూసానే తప్ప,కక్ష్య సాధిం చలేదని అన్నారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నాయకులు కోనేటి ఆదిమూ లంను కలసి,పరిచయం చేసుకు న్నారు. అధిష్టానం నిర్ణయం మేంకు తమ శక్తి వ ంచన లేకుండా పని చేసి, టీడీపీ అభ్యర్థిని గెలిపించి,చంద్రబాబు ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని టీడీపీ శ్రేణులు తెలిపారు.

## వైభవంగా మహా కుంభాభిషేకం



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :**మండలంలోని పచ్చికాపలం దాసరి కాలనీలో శ్రీ సీతారాముల ఆలయంలో బుధవారం కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వేదమంత్రాలతో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సీతారాముల ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.

## బాబు రుణం తీర్చుకుంటాం



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట యూనిట్ 13వ వార్డులో గతం గుర్తు చేసుకుంటాం బాబు రుణం తీర్చుకుంటాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి చంద్రబాబు నాయుడుని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ పి. గోపీనాథ్, సతేంద్ర శే ఖర్, యూనిటీ ఇన్చార్జ్ అప్పు ముఖేష్, దళిత నాయకుడు కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ ,13వ వార్డు అధ్యక్షులు లోకేష్,బూత్ ఇంచార్జ్ ఎన్ కే మణి, రాహుల్ కుమార్,టి సూకుమార్, మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండల పరిధిలోని చిన్న కలిగిరి గ్రామంలో శివారులోని నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రహస్య మాచారం మేరకు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పెనుమూరు ఎస్సై లోకేష్ తెలిపారు. అక్రమ ఇసుక తరలింపు పై వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బంది ఎస్సై మనోహర్, శాంత కుమార్ ,గోపి, లు కలిగిరి పంచాయతీ రహదారి వద్ద వాహనాలను అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుంటే రైతులు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై లోకేష్ సూచించారు.



ట్రాక్టర్లు సీజ్ చేసిన పోలీసులు

# వైద్య శిబిరానికి విశేష స్పందన



సన్మానిస్తున్న దృశ్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల ముని రెడ్డిఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీభవన్లో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సన్ ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ గణేష్ డాక్టర్ల బృందం సిబ్బంది టు వీలర్స్ మెకానిక్స్ ఉచిత షుగర్ బిపి థైరాయిడ్ గుండె పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముని రెడ్డి మాట్లాడుతూ నెలవారి సమావేశంలో టూ వీలర్స్ మెకానిక్స్ ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టడంతో పాటు వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు పంపించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే టూ వీలర్స్ మెకానిక్స్ ను వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు సంఘం ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల మునిరెడ్డితో పాటు ఉపాధ్యక్షులు ప్రభు సెక్రటరీ జలంధర్ జాయింట్ సెక్రెటరీ గురునాథ చారి ట్రెజరర్ గౌస్ బాషా కమిటీ ఇన్చార్జ్ సోమశేఖర్ కమిటీ మెంబర్లు కేశవ పాపయ్య నాగరాజు రాము బాలకృష్ణ సన్ ప్రైమ్ ఆస్పత్రి యాజమాన్యం సిబ్బంది టు వీలర్స్ మెకానిక్స్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయండి

### బిజెపి జనసేన నియోజకవర్గ ఇన్చార్జిల పిలుపు



ఇన్‌ఛార్జీలను సన్మానిస్తున్న దృశ్యం

**చంద్రగిరి మేజర్‌న్యూస్ :**చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి నాని గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుషోత్తమ నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర్ల మనోహర్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్,సంయుక్తంగా కోరారు.తిరుపతి రూరల్ మండలం, కాలూరులోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో బుధవారం టీడీపీ జనసేన,బిజెపి నేతల పరిచయ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మేడసాని పురుషోత్తం నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, చిత్తూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు సిఆర్ రాజన్, జనసేన ఇన్చార్జి దేవర మనోహర్, ఎంపి అభ్యర్థి ప్రసాద్ రావు లు హాజరయ్యారు. మొదటగా ఒకరినొకరు పరి చయం చేసుకున్నారు. అనంతరం టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి అయిన పులివర్తి నాని గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇన్చార్జులు పిలుపునిచ్చారు. పొత్తు ధర్మం కోసం నిస్వార్థంగా పనిచేయాలని ఆయా పార్టీలు నేతలు వెల్లడించారు. అత్యంత అవినీతి పరుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గద్దె దింపాలని ప్రతిజ్ఞ పూనారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**జిల్లాలో పదవ తరగతి మెయిన్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ ఆకస్మిక తనిఖీ చేశారు.బుధవారం ఉదయం తిరుపతి కలెక్టర్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ముందుగా శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, ఎఎన్ఎం ఏర్పాటుతో అత్యవసర మందులు ఏర్పాటును పరిశీలించారు. అనంతరం ఎస్వీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని, మరుగు దొడ్లు, త్రాగు నీరు ఏర్పాటు ఉన్నాయా అని అడుగగా అన్ని వసతులు ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి ఉన్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు

### మండల విద్యాశాఖ అధికారులు



పౌష్టికాహారం గురించి వివరిస్తున్న మండల విద్యాధికారులు

**కార్వేటినగరం మేజర్ న్యూస్...** విద్యార్థులు చిన్నతనం నుంచే సంపూర్ణ పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ తెలిపారు. కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసి సమావేశంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్ ని పరిశీలించి విద్యార్థులతో పాటు రుచి చూశారు. ఆనంతరం విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు కంస్పాండెండ్ దిలీప్ కుమార్, ప్రధానోపాధ్యాయులు మహేష్ రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ట్యాంకులకు ఎన్నికల కోడ్ వర్తించదా

**కార్వేటినగరం మేజర్ న్యూస్**



కార్వేటినగరం మండలంలో ప్రభుత్వం నిర్మించిన వాటర్ ట్యాంకులు వైయస్సార్ పార్టీ రంగులు వేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వాటర్ ట్యాంక్ మాత్రం రంగులు తొ లగించలే దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిని గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్వే టినగరం మండలం ఆర్కే వి బి పేట కార్వేటి నగర్ మండ లంలో కార్వేటినగరం తూర్పు హరిజనవాడకు, పద్మ సర స్సు ప్రభుత్వ నీళ్ల ట్యాంకు ఇంకా వైఎస్సార్సీపి రంగులతోనే రోడ్ సైడ్ కనిపిస్తోంది అదేవిధంగా ఇంటింటికి నువ్వే మా నమ్మకం జగన్ అన్న అని సంక్షేమ పథకాలు రిలీజ్ చేసి నప్పుడు అతికించిన ఫొటోస్ అట్టే ఉన్నాయి. వాటిని తొలగి ంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# జాబ్ మేళాలో 54 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

**కార్వేటినగరం మేజర్ న్యూస్** పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈ నెల 16 వ తేదీ నిర్వహించిన మెగా జాబ్ ఫెస్ట్ నందు కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు 74 మంది పాల్గొనగా, 54 మంది విద్యార్థులు జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి తెలిపారు. జాబ్ మేళాలో ఎంగ్ ఇండియా, జీకే హెచ్ఎర్ సొల్యూషన్స్, క్యస్ కంపెనీ ఉద్యోగాలకు సంబంధించి బుధవారం ధ్రువీకరణ పత్రాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేకేసీ, ఏపీఎస్ఎస్ఏసీ సంస్థల ద్వారా ఇస్తున్న ఉపాధివకాశాలను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో జేకేసి కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత, జేకేసీ మెంటార్ టి.లోకేశ్వర్, అధ్యాపకులు ధనంజయ రెడ్డి, సుబ్బారావు, హరిబాబు, పీడీ జోగి ప్రసాద్, లావణ్య, అన్బులగన్, భార్గవి, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు ఉన్నారు.

### రాజకీయ పార్టీలు అనుమతులు లేకుండా

# ప్రచారాలు, సమావేశాలు నిర్వహించరాదు





మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు... పాల్గొన్న అధికారులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**ప్రభుత్వ అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ 172 చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు చిత్తూరు నియోజకవర్గం కు సంబంధించి రాజకీయ పార్టీ నాయకులు, ప్రవేట్ ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యంతో 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచార సామగ్రి, ప్రచారాలు ర్యాలీలు సమావేశాలు నిర్వహించుకోవాన్నా అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 సాయంత్రం నుండి ఎన్నికల కోడ్ ఆములలో ఉందని తెలిపారు.వాహనాలు,లౌడు స్పీకర్లు, ర్యాలీలు సమావేశాలు ఇంటింటికి ప్రచారం సంబంధించి జిల్లా ఎన్నికల అధికా రి నియోజకవర్గాల ఆ ర్ ఓ ల నుండి 24 గంటల ముందుగా ప ర్మిషన్ పొందాలన్నారు. నేరుగా ఆర్ ఓ కు దరఖాస్తులు అందజేసి లేదా సువిదా యాప్ ద్వారా పర్మిషన్ పొందిన తర్వాత నే మీ కార్యక్రమాలు నిర్వ హించే కోవలన్నారు. పర్మిషన్ లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వ హిస్తే ఎన్ని కల నియమావళి ప్రకారం కఠి నమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల కు ప్రచార సామాగ్రికి సంబంధించి ముందుగానే జిల్లా కలెక్టరేట్ స్పందన హాల్ నందు ఉన్న య ఒసియంసి కమిటీ నుండి పర్మిషన్ తీసు కున్న తర్వాత నే ప్రింటింగ్ ప్రెస్ ల నుండి పంపలేటెస్, పోస్టర్ల,బ్యానర్ల, ఫ్లెక్సీలు తయ్యారు చేయించుకో వలన్నారు. ముఖ్య ప్రి ంటింగ్ ప్రెస్ యాజమాన్యం ఏ రాజకీయ పార్టీలు అయిన సరే మీ వద్దకు వచ్చినప్పుడు యంసియంసి కమిటీ నుండి పర్మిషన్ లేటర్లు తీసుకున్న తర్వాతనే ప్రింటింగ్ చేయించాలన్నారు. ఎన్ని కాపీలు, ఎన్ని పోస్టర్ లు ఫ్లెక్సీలు వాటి సైజు వంటి పూర్తి వివరాలు,మీ ప్రింటి ంగ్ ప్రెస్ పేరు తప్పని సరిగా ఉండాలన్నారు. ఇప్పటి నుండి ఏప్రిల్ 17 వ తేదీ వరకు చే సిన ఖర్చులను సంబందించిన పార్టీల కు జమచేయడం జరుగుతుం దని,అభ్యర్థులు నామినేషన్లు వేసిన అప్పటి నుండి అయ్యిన ఖర్చులు సంబందితా అభ్యర్థికి జమచేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రచార సమయం మరియు సమావేశాలో వ్యక్తులను లేదా కులాన్ని,మతాన్ని కించపరిసేవిందగా మాట్లాడకూడదని తెలిపారు ,ఇప్పటివరకు రాజకీయ పార్టీలకు సంబందించి 5 మంది పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రోజు నియోజకవర్గం పరిధిలో ఎన్నికల కు సంబంధించి సమాచారాన్ని ప్రెస్ రిలీజ్ చేయాలని సంబందితా ఆర్‌ఓలను ఏఈఆర్‌ల కు చూచించారు. అనంతరం ఎస్ వి సెట్ ఇంజనీరింగ్ కళాశాల లో 2024 సార్వత్రిక ఎన్నికల కు సంబంధించి ఈ వి యం లు భద్ర పరిచే స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలను, వాహనాల పార్కింగ్ స్థలాలను చిత్తూరు ఆర్డీ ఓ చిన్నయ్య తో కలసి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఏ ఆర్ ఓ.డాక్టర్ జె.అరుణ, యం సమాచార శాఖ ఇంచార్జి డి ఐ పి ఆర్‌ఓ.బి.పద్మజ,డి పి ఓ.లక్ష్మి, ఏ ఈ ఆర్ ఓలు, రాజకీయ పార్టీల నాయకులు ,ప్రిం టింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగ్గా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

### కమిషనర్ డా. జె అరుణ



పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**నగరంలో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని 40, 48 వార్డు పరిధిలోని ఇందిరానగర్, తంగవేలు కాలనీ, కైలాసపురం రోడ్డు, ప్రకాశం వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ప్రధాన రోడ్లు, వీధులను ఉదయం వీలైనంత త్వరగా శుభ్రం చేయాలన్నారు. శ్మశాన దారిలో పడే వ్యర్థాలను ఏ రోజుకు ఆ రోజు శుభ్రం చేయాలని ఆదేశించారు. మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేయించాలని, అంతర్గత రహదారులను శుభ్రంగా ఉంచాలన్నారు. గృహాల వద్ద వ్యర్థాలను తడి, పొడిగా స్వీకరించేలా పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన పెంచాలన్నారు. సెగ్రిగేషన్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి గృహాల నుంచి తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. పారిశుద్ధ్య పనుల్లో ఎక్కడా నిర్లక్ష్యం కనిపించరాదని వార్డు పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. రోజువారి పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాథం, వార్డు కార్యదర్శులు ఉన్నారు.

### కేంద్ర బలగాలతో

## సత్యవేడు పోలీసుల కవాతు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**సత్యవేడు మండలం లోని పలు పంచాయతీలలో కేంద్ర బలగాలతో స్థానిక పోలీసు అధికారులు కవాతు నిర్వ హించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు బుధవారం మండల పరిధిలోని దాసుకుప్పం, సిరనంబూదూరు, మదనంబేడు తదితర ప్రాంతాల్లోని ప్రధాన వీధుల్లో స్థానిక సీఐ దివాకర్ రెడ్డి, ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.ప్రతి ఓటరు పోలింగ్ బూత్ కు వెళ్లి వారి ఓటును నిర్భయంగా వేసుకోవచ్చు అని అన్నారు.అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల నిఘా ఉంటుందన్నారు.ఇప్పటికే గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు.ప్రతి ఓటరు వారి ఓటు హక్కును వినియోగించడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు.ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి భద్రత కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తామన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

### రంగంపేటలో మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు



స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**నారా భువనేశ్వరికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రగిరి నియోజకవర్గంలోని రంగంపేట, భాకరాపేట గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. మంగళహారతులతో మహిళలు ఆమెను ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే నిజం గెలవాలి సభకు తిరుపతి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో చంద్రగిరి మండలం మీదుగా వెళ్లారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి మండలం రంగంపేటలో నారా భువనేశ్వరి కి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. తెలుగు మహిళలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి ఆధ్వర్యంలో మంగళ హారతులతో ఆమెను ఆహ్వానించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నాని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భాకరాపేటలో భువనేశ్వరికి స్వాగతం పలికారు. భువనేశ్వరి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరుతూ ముందుకు సాగారు. అంతకుముందు తిరుపతి ఎయిర్పోర్ట్ లో పులివర్తి సుధా రెడ్డి వీల్ చైర్ లో వెళ్లి ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

## థామస్ సమక్షంలోభారీ సంఖ్యలో టిడిపిలో యువత చేరిక



పార్టీలోకి కండువ కప్పి ఆహ్వానిస్తున్న థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలంలోని యువకులు బుధవారం జీడీ నెల్లూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పార్టీలో చేరారు. బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ పలువురి యువకులకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్న యుగంధర్, జీడీ నెల్లూరు నియోజ కవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుశాల కిషన్ చంద్ సారథ్యంలో యువకులు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడంతో మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జీడి నెల్లూరు నియోజకవర్గ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని యువతకు సారధ్యం వహిస్తున్న ప్రభు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగము అధ్యక్షుడు బట్టే చాణిక్య ప్రతాప్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దయ, ముత్తు, సూర్య ప్రవీణ్, హరి, ముని తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలి

**సోమల, మేజర్‌న్యూస్:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అందరిని కలుపుకొని సమిష్టిగా కృషి చేయాలని చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, పుంగనూరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు జింకా చలపతి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని సోమల,ఇరికిపెంట, నెల్లిమంద, కందూరు, కామిరెడ్డిగారిపల్లె,తమ్మినాయనిపల్లె, వల్లిగట్ల పంచాయతీలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కుల,మత,పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వారికి అందజేసిన లబ్ధిని వివరించాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.పార్టీ మండల కన్వీనర్ గంగాధరం,జిల్లా యూత్ కార్యదర్శి కిరణ్ కుమార్, జెట్పీటీసీ కుసుమా మోహన్, ఎంపీపీ ఈశ్వరయ్య,ఏఎంసీ చైర్మన్ అరుణ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా,పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,సర్పంచులు రాజేశ్వరి,రెడ్డప్ప, చంద్రకళ, మసూద్ ,సురేంద్రరెడ్డి,శ్రీదేవి,సౌజన్య,ఎంపీటీసీలు వేముల హరినాథ్,కళ్యాణీ ,సీనియర్ నేతలు శీలం బాస్కర్, బెంగళూరు సాంబయ్య ,ఐలా సూరి వీ.రమణ,రమణయ్య, రమణ,శ్రీరాములు ,పీఎల్ఆర్ రాజారెడ్డి, మొగిళప్పగారి శ్రీనివాసులు,తాతమల్లయ్య, వసంతమ్మ,చక్రపాణీ,నడిగడ్డ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

# తిరుపతి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఆ ఇద్దరే!

- రెడ్డి సామాజిక వర్గంలో మాంగాటి గోపాల్ రెడ్డి , బీసీ వర్గంలో యార్లపల్లి గోపి గౌడ్.. ఇద్దరిలో ఒకరికే ఛాన్స్...
- డమ్మీగా మిగిలిన మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్ - అంతా రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల కనుసన్నల్లోనే
- త్వరలో ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించనున్న కాంగ్రెస్ అధిష్టానం ...

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** ఏపీలో వెంటిలేటర్ పై ఉన్న కాంగ్రెస్ పార్టీని ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రాకతో ఏపీ కాంగ్రెస్ పార్టీలో ఓ కదలిక మొదలైంది. ఏపీలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఒక ఎమ్మెల్యే ఎంపీ సీటు కూడా గెలవలేని దయనీయ పరిస్థితి. అదే బాటలో భారతీయ జనతా పార్టీది. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో వైయస్ షర్మిల సారథ్యంలో ఓ ఊపు ఊపే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తరహాలోనే ఏపీలో కూడా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నగర నియోజకవర్గ చివరికి గ్రామస్థాయి కార్యకర్తల నుండి వినిపిస్తున్న సమాచారం. ఈ పార్టీకి సిపిఐ సిపిఎం ఇతర పార్టీల నుంచి పూర్తి మద్దతు ఉందని తిరుపతి తారకరామా స్టేడియంలో జరిగిన వైయస్ షర్మిల మహాసభయే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అనిచెప్పవచ్చు. అయితే ఏపీలో టిడిపి జనసేన బిజెపి పార్టీల పొత్తుల నేపథ్యంలో వైఎస్ఆర్సిపి పార్టీని దెబ్బ కొట్టేందుకు ఆ మూడు పార్టీల అధినేతలు వారి వారి పంథాలో వ్యూహాలు పన్నుతు

వైయస్ షర్మిల దృష్టిలో పడేందుకు తిరుపతిని రాజధాని చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన కూడళ్ళలో ప్రధానంగా తిరుపతి నాలుగు వీధుల్లో తిరుపతి రాజధాని అవుతుందని 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఏపీ రాష్ట్రానికి తిరుపతిని రాజధాని కేంద్రంగా చేస్తారని రాష్ట్ర ప్రజలకు హామీలుస్తూ ముందుకు వెళు తున్నారు. కానీ గత కాంగ్రెస్ పార్టీలో జరిగిన ఆయన హవా నేటి షర్మిల హయాంలో జరగదని ఆ పార్టీ సీనియర్లు క్రింద క్యాడర్ నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. దీంతో ప్రస్తుత ఆయన రాజకీయ పరిస్థితి దయనీయంగా మారిందని ఆ పార్టీలోని పెద్దలు చిన్నల నుండి వినిపిస్తున్న విమర్శలు. డాక్టర్ చింతామోహన్ పరిస్థితి పక్కన పెడితే తిరుపతి జిల్లాలో ప్రధానంగా తిరుపతి నియోజకవర్గంలో ప్రధానంగా ఆ ఇద్దరి పేర్లు తెరపైకి వస్తున్నాయి. తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో మొదటి వరుసలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాంగంటి గోపాల్ రెడ్డి రెండవ వరుసలో కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి మూడవ వరుసలో పిసిసి రాష్ట్ర డెలిగేట్ యార్ల పల్లి


మాంగాటి గోపాల్‌రెడ్డి


యార్లపల్లి గోపిగౌడ్

న్నాడటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రధానంగా మూడు పార్టీలతో పాటు సాక్షాత్ వైయస్ జగన్మోహన్ రెడ్డి చెల్లెలు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధిష్టాన పెద్దలు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. మరోపక్క నిత్యం సభలు సమావేశాల ద్వారా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి లు జగన్ పై పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏపీ అభివృద్ధి చెందలేదని ఆరోపణలు చేస్తున్నారు. ఇంకొకపక్క వైయస్ షర్మిల తో పాటు చంద్రబాబు నాయుడు బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత సీఎం జగన్ పై సంచలనాత్మక వ్యాఖ్యలు చేస్తూ ఏపీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటుంది. దీంతో ఏపీలో కాంగ్రెస్ పార్టీ పూర్తి పగ్గాలు వైయస్ షర్మిల చేతులో ఉందని పార్టీ రాష్ట్ర పెద్దల నుంచి వినిపిస్తున్న మాటలు. ఈ నేపథ్యంలో వైయస్ షర్మిల ఏపీ రాష్ట్ర పగ్గాలు పట్టక ముందు కాంగ్రెస్ పార్టీలో ఓ వెలుగు వెలిగిన మాజీ కేంద్రమంత్రి తిరుపతి పార్లమెంట్ మాజీ ఎంపీ డాక్టర్ చింతా మోహన్ పరిస్థితి నేడు దయనీయంగా మారింది. రోజుకొక వేషధారణలో ప్రెస్ సోదరులకు ఫోటోలుకి ఫోజులిస్తూ

గోపి గౌడ్ ప్రధానంగా వీరి ముగ్గురి పేర్లు వినిపిస్తున్నాయి. అయితే రెడ్డి సామాజిక వర్గానికి పదవి ఇస్తే మొదటి వరుసలో మాంగాటి గోపాల్ రెడ్డికి ఇవ్వవచ్చునని సంకేతాలు రాష్ట్ర అధిష్టాన పెద్దల నుంచి వినిపిస్తున్న సమాచారం. బీసీ వర్గానికి అయితే మొదటి వరుసలో యార్లపల్లి గోపి గౌడ్ కు కాంగ్రెస్ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. వీరితోపాటు మరో ఐదు మంది వైయస్ షర్మిల కు దరఖాస్తులు అందించినట్లు సమాచారం. మొత్తం ఈ 8 మంది అభ్యర్థులలో వీరి బలబలాలు ఆర్థిక పరిస్థితి జన బలం పై వైయస్ షర్మిల ఆరా తీసినట్లు తెలుస్తుంది. అయితే మొత్తం మీద రాష్ట్ర రాజకీయ చదరంగం అంతా వైయస్ షర్మిల కనుసనల్లోని జరుగుతుందని ఆ పార్టీ పెద్దలనుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. చివరగా 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరికి అవకాశం ఇస్తారో...లేకుంటే కొత్త వాళ్లకి ఇస్తారో... కొద్ది రోజుల్లో తేలనుంది. అయితే రెండు గ్రూపులుగా ఏర్పడి వైఎస్ షర్మిలకు ఇచ్చిన దరఖాస్తుల్లో ఆ రెండు గ్రూపుల అభ్యర్థులు డాక్టర్ చింతా మోహన్ కు టికెట్ ఎక్కడ టికెట్ ఇవ్వద్దని వైయస్ షర్మిల దృష్టికి తీసుకొని రావడం కొసమెరుపు.



# గురజాల జగన్‌మోహన్‌ని గెలిపించండి

## - బీజేపీ రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కొల్లా చిట్టిబాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సంకల్పం నెరవేరేందుకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి కలిసి 2024 అసెంబ్లీ, లోక్ సభ పోటీ చేస్తూ ఉంది. ఇందులో భాగంగా చిత్తూరు నియోజక వర్గం టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్‌ని గెలిపించాలని బిజెపి రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కొల్లా చిట్టిబాబు సూచించారు. బుధవారం చిత్తూరు జిల్లా, చిత్తూరు నియోజక వర్గం గుడిపాల మండలం కిలారిపల్లి గ్రామంలో బిజెపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పురోగతిలో నడిపించడానికి అప్పుల భారీ నుండి రక్షించుకోవడానికి, ప్రజా సంక్షేమం కోరుతూ బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ ప్రతిన పూనాలని, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ను, పార్లమెంట్ అభ్యర్థి డి ప్రసాద్ రావు ని గెలిపించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని బిజెపి కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ధనుంజయ నాయుడు, మాజీ అధ్యక్షులు సోమనాథ్ గౌడ్, ఇతర నాయకులు సాయి ప్రతాప్, శ్రీధర్ బాబు, శేఖర్, సుభాష్ గోపి, ఏలుమలై, రమేష్, గోపి, స్టాలిన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వీపీఆర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన పలువురు ముఖ్య నాయకులు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** నెల్లూరు పార్లమెంట్ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సమక్షంలో చెన్నూరుకు చెందిన పలువురు ముఖ్య నాయకులు టీడీపీలో చేరారు. బుధవారం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న వారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి., పాశం సునీల్ కుమార్ భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకులు అల్లూరు కరుణాకర్‌రెడ్డి, యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రవీంద్ర రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ముప్పాల సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, యదనపర్తి జనార్ధన్ రెడ్డి, కందలి దశరథరామిరెడ్డి, మురళీ రెడ్డి, శేషిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రహంతుల్లా, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి నెల్లూరు జిల్లాను అభివృద్ధి చేయగల సత్తా ఒక్క వి.పి.ఆర్ ఉందన్నారు. ప్రజలందరూ గమనించి మన అందరి నాయకుడిగా వేమిరెడ్డి విజయానికి కృషి చేయాలని సూచించారు. గూడూరు ఎమ్మెల్యేగా పాశం సునీల్ కుమార్‌ను గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు.



# టీడీపీ తీర్థం పుచ్చుకున్న కో ఆప్షన్ సభ్యుడు కోలా కిరణ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వైకాపా కో - ఆప్షన్ సభ్యుడు కోలా కిరణ్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు 31వ డివిజన్ పరిధిలోని రాంనగర్ కాలనీకి చెందిన 200 మంది సైతం పార్టీలో చేరారు. అందులో పెద్ద ఎత్తున మహిళలు ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావ నుంచి మూడేళ్ల క్రితం వరకు పార్టీకి పెద్ద ఎత్తున సేవలు అందించి అనివార్య కారణాలతో వైకాపాలో చేరిన కోలాకిరణ్, ఆ పార్టీ అవినీతి అక్రమాలను సహించలేక తిరిగి మాతృ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కోలాకిరణ్‌కు పార్టీ పదవుల్లో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ కోలా కిరణ్‌తో పాటు ఆయన అనుచరులు పార్టీలో చేరడంతో టిడిపి మరింత


టీడీపీలో చేరిన వైకాపా కో ఆప్షన్ సభ్యుడు కోలా కిరణ్, కార్యకర్తలు, స్థానికులు

పటిష్టమైందన్నారు. తన వినతి మేరకు పార్టీలో చేరిన కోలాకిరణ్ కు ఆయన ఆ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకు ముందు కోలాకిరణ్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు స్థానిక రామ్ నగర్ కాలనీ నుంచి కొంగారెడ్డిపల్లిలోని జిల్లా టిడిపి కార్యా లయం వరకు 100 కార్లతో భారీ ర్యాలీ నిరహించారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్రకుమార్, చిత్తూరు నగర బలిజ సంఘం అధ్యక్షులు ఓఎం రామదాసు, చిత్తూరు సహకార టౌన్ బ్యాంక్ పాలకవర్గం మాజీ డైరెక్టర్ తారకరామ్ పాల్గొన్నారు.



## ఘనంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల వార్షికోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల 64వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎస్వీ వేదిక్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాణి సదాశివమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఉమాముద్దుబాల అధ్యక్షత వహించారు. టిటిడి అందిస్తున్న ప్రోత్సాహంతో కళా శాల దినదినాభివృద్ధి చెంది అత్యుత్తమ విద్యాసంస్థగా ప్రత్యేక స్థానంలో వుందన్నారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కరెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ కళల పరిరక్షణతో పాటు వ్యాప్తికి ఎస్వీ సంగీత కళాశాల ఎంతో కృషి చేస్తున్నదని కొని యాడారు. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వినుకొండ సుబ్రహ్మ ణ్యంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగీత, నృత్య కళాశాల అధ్యాపకులతో పాటు ఎస్సీ నాదస్వర. డోలు పాఠశాల హెడ్ ఆఫ్ ది ఇన్సిట్యూట్ ఈశ్వరమ్మ, డోలు హెచ్ ఓడి వై.ఎల్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సంగీత, నాట్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

### ఆ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ నరసింహులు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం వివిపురం పంచాయతీ ఆరిమాకుల పల్లిలో మండల అధ్యక్షులు తులసిమని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ నరసింహులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ పోటుగారి భాస్కర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరించి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రత్యేక హొదా సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. యువతకు మంచి భవిష్యత్తు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇందిరమ్మ అభయం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 5000 రూపాయలను అందించే దిశగా వైఎస్ షర్మిల చేపట్టిందని అన్నారు. అందులో భాగంగానే ఆరిమాకులపల్లి హరిజనవాడలో ప్రారంభించామని తెలిపారు. అనంతరం మహిళ ఓటర్లను యాప్ ద్వారా నమోదు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు వాసు, కార్వేటి నగర్ మండల అధ్యక్షుడు దినకర్ ప్రసాద్, జిల్లా సేవాదళ్ మాజీ అధ్యక్షులు గౌతమ్, మండల కార్యదర్శి మురళీకృష్ణ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**కోట, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని మద్దాలి గ్రామపంచాయతీలో 191 పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో శంకరయ్య తనిఖీ చేశారు. గ్రామంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న శిలాఫలకానికి ముసుగులు తొడిగారు. దివ్యాంగులు, వృద్ధులు, అవసరాలు తగ్గట్టు విద్యుత్తు, తాగునీరు ర్యాంపు తదితరాలు పక్కాగా ఏర్పాటు చేసుకోవాలనీ చూసించారు.



## టీడీపీలోకి ఊపందుకున్న చేరికలు.. వైసీపీని వీడుతున్న నేతలు..

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కమ్మపల్లి, గణేశ్వరపురం పంచాయతీల్లో వైసీపీ నేతలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో నీలకంఠం చౌదరి, కె.భాస్కర్ నాయుడు, గణేశ్వరపురంకి చెందిన కె. బాబు నాయుడు, లింగమనాయుడు కండ్రిగకు చెందిన సుధాకర్ నాయుడు, సిద్దేశ్వర ఎస్టీ కాలనీకి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. గత ఐదేళ్లుగా పులివర్తి నాని ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నారని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. చంద్రగిరిలో నాని గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, ఉమాపతి నాయుడు, మధుసూదన్ రెడ్డి, రావిళ్ళ గిరి బాబు, నరసింహారెడ్డి, బాల వీరయ్య నాయుడు, సురేంద్ర నాయుడు, నడవలూరు సాయి కుమార్ రెడ్డి,కోర హరి ప్రసాద్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, రావిరెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, రమణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు జనార్ధన్ నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంజీవ హరి, టిడిపి ఎస్సీ నాయకులు చిరంజీవి, హరి, రవి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మా నాన్నను గెలిపించినట్లే నన్ను గెలిపించండి

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ముద్దికుప్పం, నెల వాయి పంచాయితీలో సర్పంచ్ గిరి జయలక్ష్మి, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నన్ను ఆశీర్వదించి పంపించారని మా మా నాన్నను ఆశీర్వదించినట్టే నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మనీ ఎంపీపీ సరిత జనార్ధన్, జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, సర్పంచ్ సంగం అధ్యక్షులు దిలీప్ రెడ్డి, నాయకులు కుప్పయ్య, హరి రెడ్డి,చిట్టి మహేష్, అమృత



రాజ్ ,బాబు, కరుణాకర్, ఉమాపతి, ఆనంద్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో శంఖారావం

### - సూపర్ 6 పథకాలతో ఇంటింటికీ ప్రచారం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గొల్లపాలెం గ్రామంలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలిసి బాబు సూపర్ 6 పథకాలు గురించి వివరించారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్‌తో రాష్ట్ర ప్రజలను.ఈ ప్రభుత్వం మోసం చేసి సొంత ఖజానా నింపుకుంటుందని అన్నారు. ఇసుక, సిలికా, మద్యం అమ్మకాల ద్వారా వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిస్తున్నారు. ఇప్పటికే మన రాష్ట్రం దేశంలో అన్ని రాష్ట్రాలలో వెనుక బడి ఉందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని చేశారన్నారు. కావున ఉమ్మడి కూటమి అభ్యర్థిని గెలిపించుకుని,విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి,కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి, చిల్లకూరు దసరద రామిరెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, జలీల్ అహ్మద్, కోకొల్లు మధు యాదవ్,మోహన్ నాయుడు, పవన్ కుమార్, తీపలపూడి రమణయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి మృతి పార్టీకి తీరని లోటు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరనిలోటని టిడిపి తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం దాచేపల్లి లోని ఆయన నివాసంలో గుంటుపల్లి నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 మంది అమరా గార్డెన్ వాసులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సమక్షంలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గత ఐదు సంవత్సరములుగా పరిపాలన సాగిస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేసిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరొకసారి గెలిపించుకోవాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షుడు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతి అయిన మన జగన్ మోహన్ రెడ్డిని ఓడించాలని పెత్తందారులు అనేకులు కూటములుగా వస్తున్నారని, విశ్వసనీయత లేని వారి హామీలను నమ్మకుండా రాబోయే ఎన్నికల్లో కూడా మన జగనన్నను మరొక్కసారి గెలిపించుకోవాలని కోరారు. గత ఐదు సంవత్సరములుగా జగనన్న అమలుపరుస్తున్న పథకాల పట్ల ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు స్థానికులు తెలియజేశారు.

## నావూరి జ్యోతి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పట్టణం పరిధిలోని వేముల పాలెం లో స్వర్గస్తులైన టిడిపి పార్టీ కార్యకర్త నావురు జ్యోతి కుటుంబానికి అంత్యక్రియలు నిమ్మిత్తం వారి కుటుంబ సభ్యులకుమాజీ శాసన సభ్యులు,పాశిం సునీల్ కుమార్ గ 5000 వేల రూపాయుల ఆర్థిక సహాయం ను అందజేశారు. ఈ మేరకు టిడిపి పార్టీ కార్యాలయం ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, పార్టీ కార్యాలయ ఇంచార్జ్ పరిమళ రాజేష్ తదితరులు. నగదును అందజేశారు.



## గర్భిణులకు సామూహిక సీమంతాలు..

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గర్భవతులు ప్రతినెల డాక్టర్ల వద్ద పరీక్షలు నిర్వహించుకొని జాగ్రత్తలు పాటించాలని గూడూరు ఆంధ్ర మహిళా మండలి మరియు ఇన్నర్ వీల్ క్లబ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి వెల్లడించారు. పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఆంధ్ర మహిళా మండలి మరియు ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. క్లబ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గర్భవతులు డాక్టర్లు సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ సుఖ ప్రసవం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణు వందన, స్నేహలతారెడ్డి, నిర్మల, లక్ష్మి, శశికళ, శశిరేఖా తదితరులు పాల్గొన్నారు.



## పాపారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ఉత్తర క్రియలకు హాజరైన ప్రముఖులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గొల్లపాలెంలో బుధవారం వాకాడు వ్యవసాయ మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి తండ్రి సుబ్రహ్మణ్యం రెడ్డి ఉత్తరక్రియలు జరిగాయి. పార్టీలకతీతంగా పలువురు ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యం రెడ్డికి నివాళులు అర్పిం చారు. సినిమా, సీరియల్ నటులు ఎ చిన్నా, వై కాపా తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, శాసనమండలి సభ్యులు మేరిగ మురళి, కొడవలూరు ధనుంజయ రెడ్డి, కొడవలూరు దామోదర్ రెడ్డి, సూళ్లూరుపేట చెంగాలమ్మ ఆలయ చైర్మన్ బాలచంద్రా రెడ్డి, పెంచలకోన నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ, టీడీపీ నాయకులు వేనాటి సురేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



# సేవాతత్పరుడు మగ్ధూమ్-మేరిగ

## పేదమహిళలకు చీరలు పంపిణీ

**గూడూరు మేజర్ న్యూస్ :** సేవా తత్పరుడు మగ్ధూమ్ మొహిద్దీన్ అని వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని షాదీమంజిల్‌లో మహమ్మద్ ఫకృద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 786 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరిగ మురళీధర్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా మగ్ధూమ్ మొహిద్దీన్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. తండ్రి పేరుతో ట్రస్ట్ స్థాపించి ఆపన్నులనుఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఓ వైపు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూనే మరోవైపు వైసీపీ బలోపేతానికి, మైనారిటీలలో ఐక్యతకు దోహదపడుతున్నారని కొనియాడారు. సామాజిక సేవకు కోటీశ్వరులై ఉండాల్సిన అవసరం లేదని, గొప్ప మనసుంటే చాలని చక్కటి నిదర్శనం మగ్ధూమ్ చేస్తున్న సేవలేనన్నారు. వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మగ్ధూమ్ ను స్ఫూర్తిగా తీసుకుని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆకాంక్షించారు తనకు ఉన్నంతలో నిరుపేదలకు కోసం తరచూ ఏదో ఒకటి సేవా కార్యక్రమాలను చేస్తూనే వుంటా డని అన్నారు,భవిష్యత్తులో ఇంకా సేవ చేసే భాగ్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు. వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆపన్నులను ఉన్నంతలో ఆదుకోవాలనే తపన కలిగిన వ్యక్తి మగ్ధూమ్ భాయ్ అన్నారు. వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మగ్ధూమ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మైనారిటీలకు మేలు చేసే ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీకి ఓటు వేసి గూడూరులో మేరిగ మురళిని ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మైనారిటీలపై ఉందన్నారు.ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసీపీ అధికార ప్రతినిధి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో తన తండ్రి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ట్రస్ట్ తరపున క్రమం తప్పకుండా రంజాన్ మాసంలో సొంత నిధులతో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథుల చేతులమీదుగా నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్ధూమ్, బాబు రెడ్డి, ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎండీ. సర్తాజ్, అన్వర్ బాష, వైసీపీ మైనారిటీ నాయకులు పఠాన్ అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ కాలేషా, అల్తాఫ్, షేక్ బాబు, షబ్బీర్, యస్థాని, గోల్డెన్ గౌస్, సంధాని, అబ్దుల్లా, అర్షద్, కరీముల్లా, ఇమ్రాన్, అమృద్దీన్, గయాజ్ పలువురు పట్టణ మైనారిటీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## వారాహి ఈ బైక్స్ షోరూం ప్రారంభం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: తిరుపతి నగరంలో వారాహి ఆటోమొబైల్స్ ద్వారా జాయ్ ఈ బైక్స్ నూతన షోరూమ్ ను రేణిగుంట రోడ్డులో బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ దంపతులు డాక్టర్ శిరీష, డాక్టర్ మునిశేఖర్ హాజరై నూతన షోరూమ్ ను ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎలక్ట్రికల్ బైకుల ఆవా కొనసాగుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ వెహికల్ తో పోలిస్తే ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం ద్వారా 85% వ్యయన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. భవిష్యత్తు మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. దీనిపై ప్రజలకు మరింత అవగాహన అవసరమని తెలిపారు. ఈ జాయ్ ఈ బైక్స్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైసీపీ నాయకుల అజయ్ కుమార్ మాట్లాడుతూ పెట్రోల్ రహిత వాహనాలు వినియోగం ఎక్కువ అవుతుందన్నారు. నేటి యువతను ఆకర్షించేలా వారాహి ఆటోమొబైల్స్ సర్ కొత్త ఆకర్షణమైన మోడల్స్, కలర్స్ బైక్లను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ హెడ్ జగన్, రీజనల్ మేనేజర్ శోభన్, షోరూం ఎండి రాజశేఖర్, పాల్గొన్నారు.



# భారీ ఓటమి చవిచూడబోతున్న కిలివేటి సంజీవయ్య...





**నాయుడుపేట మేజర్ న్యూస్:** రాబోవు ఎన్నికలలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కలివేటి సంజీవయ్య భారీ ఓటమిని చవిచూడబోతున్నారని తన గెలుపు కోసం గతంలో కష్టపడిన కార్యకర్తలను అనేక రకాలుగా అనగదొక్కిన ఫలితం చవిచూడబోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకుడు 786 రఫీ పేర్కొన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు786 రఫీ ఆధ్వర్యంలో సుమారు 500 మంది యువకులుతెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 786 రఫీ ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్, మాజీ ఏఎంసి డైరెక్టర్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి సమక్షంలో సుమారు 500 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నాయకులు వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 786 రఫీ మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికలలో ప్రజలను వంచించి గెలుపొందిన కిలివేటి సంజీవయ్యకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం నేర్పించబోతున్నారని తెలిపారు. తన గెలుపు కోసం పాటుబడిన కార్యకర్తలను గత ఐదు సంవత్సరములుగా వివిధ రకాలుగా హింసించడమే పనిగా పెట్టుకున్న కిలివేటి సంజీవయ్య భారీ ఓటమిని చవిచూడబోతున్నారని ఆయన హెచ్చరించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నన్ను ఆదరించండి... సేవకుడిగా ఉంటాను

## చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సేవకుడుగా మీకం దరికీ సేవలు అందించేందుకు తనను ఆదరించి తన విజయానికి కృషి చేయాలని, తెలుగు దేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కోరారు. తిరుపతి రూరల్ మండలం దామినేడు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రమేష్ ఆయన అనుచరులతో కలసి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సిఆర్.రాజన్ ఆదేశాల మేరకు పార్టీలో చేరారు. బుధవారం తన పల్లి వద్ద ఉన్న భూ ప్రవేటు కల్యాణ మండపంలో సుమారు 800 మందితో రమేష్ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమీక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పులివర్తి నాని పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ ప్రజలు నాయకులు తనను ఆదరించి గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రమేష్ అతని అనుచరులుతో కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీగా కళ్యాణ మంటపానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి, చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సిఆర్ రాజన్, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానికులకు తిరుపతి సీటు ఇవ్వండి : సుగుణమ్మ విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కూటమి లో భాగంగా జనసేన టిడిపి స్థానిక నాయకులకు తిరుపతి సీటు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. తిరుపతి సీటుపై వస్తున్న భిన్న అభిప్రాయాలతో బుధవారం సుగుణమ్మ నివాసంలో ప్రజాఅభిప్రాయ సమావేశాన్ని నాయకులతో కలిసి నిర్వహించారు. ప్రజాభిప్రాయం మేరకు తిరుపతి సీటును కేటాయించాలని అధిష్టానానికి సుగుణమ్మ విజ్ఞప్తి చేశారు. కూటమిలో భాగంగా తిరుపతి సీటును గెలిచే స్థానిక నాయకులకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్ నారాయణ, నైనార్ మహేష్ యాదవ్, నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, అనిత, వసంతమ్మ తిరుపతి నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డీఐజీకి ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** అనంతపురం రేంజ్ డీఐజీఆర్ఎన్ అమ్మిరెడ్డి కి ఘన స్వాగతం లభించింది. బుధవారం పోలీస్ అతిథి గృహానికి చేరుకున్న ఆయనకు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.



# కోడ్ కూసిన వైకాపా హత్యా రాజకీయాలు ఆగవా.?

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ కోడ్ ఉన్నప్పటికీ వైసిపి ప్రభుత్వం హత్యా రాజకీయాలను కొనసాగించడం ఎంతవరకు సమంజసం అని టిడిపి బీసీ సెల్ నేత జగన్నాథం ప్రశ్నించారు. బుధవారం ప్రెస్ క్లబ్ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. వైసీపీకి రాజ్యాంగం అన్న, అధికారులన్నా భయం లేదని, ఇందుకు కారణం బీసీలపై జరుగుతున్న దాడులేనన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వైసిపి హత్యా రాజకీయాలను కొనసాగిస్తుందని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని హత్యలు రాష్ట్రంలోనే బీసీ ఎస్సీ ఎస్టీలపై కొనసాగుతున్నాయన్నారు. రోజులు దగ్గరపడే కొన్ని భయంతో ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాగళం సభ విజయవంతం కావడంతో ఆ బాధను దిగమింగుకోలేక ప్రకాశం జిల్లా గిద్దలూరు చెందిన ముని అనే వ్యక్తిని వైసీపీ నేతలు గొడ్డలితో అతికిరాతంగా నరికి చంపారన్నారు. చిలకలూరిపేట సభకు ఊరి ప్రజలను తీసుకెళ్లారని నెపంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకుడిని హత్య చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సొంత బాబాయిని చంపిన జగన్ కి ప్రజలను చంపడం ఒక లెక్క అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ విజ్ఞానంతో ఆలోచించి రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో మీరు వేసే ప్రతి ఓటు వైసిపి పతనానికి నాంది కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆముదాల తులసీదాస్ ఆనంద యాదవ్, టిడిపి బీసీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.





# ఏఎన్ఎం సస్పెన్షన్

**చిత్తూరుకలెక్టరేట్, చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన కారణంగా చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చౌడేపల్లి 2 సచివాలయం లో రెగ్యులర్ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న బి.లత సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

# తిరుమలకు చేరుకున్న నారా లోకేష్

**తిరుమల మేజర్ న్యూస్:** శ్రీవారి దర్శనార్థం నారా లోకేష్ తిరుమలకు చేరుకున్నారు. గురువారం నారా దేవాన్ష్ పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం రాత్రి తిరుమలకు చేరుకొని గాయత్రి నిలయంలో బస చేశారు. రేపు ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొంటారు. అనంతరం శ్రీ వెంగమాంబ అన్నదాన సత్రంకు చేరుకొని దేవాన్ష్ పేరుతో ఒక్క రోజు అన్నదాన కార్యక్రమానికి విరాళం ఇవనున్నారు. నారా లోకేష్, నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మిణి., దేవాన్ష్‌లు అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదానం వడ్డించనున్నారు.







## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో వైకాపా మంత్రి విశ్వరూప్, వైకాపా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, నటి ప్రియాంక, లిరిక్ రైటర్ ప్రసన్నకుమార్‌లు శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.




**శ్రీవారిని దర్శించుకున్న తెదేపా పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి :** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అంతం చేసేలా శ్రీవారి ఆశీస్సులు ఉండాలి. రాష్ట్ర రాజకీయ పరిణామాలు తిరుమల శ్రీవారి సన్నిధి నుంచి ప్రారంభమయ్యాయి. శ్రీవారి అనుగ్రహంతోనే దేశ, రాష్ట్ర ప్రజలకు త్రిమూర్తుల మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏకమయ్యారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావాలని పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్ దర్శించుకున్నారు.



## శేష వాహనంపై ఊరేగిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి

**సోమల,మేజర్ న్యూస్:** మండలంలోని ఆవులపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో బుధవారం స్వామివారు శ్రీదేవి భూదేవి సమేత శేష వాహనంపై పురవీధులలో ఊరేగారు. ఉదయం మూల విగ్రహానికి ప్రత్యేక అలంకరణ అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శేష వాహనంపై సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తమ ఇండ్ల వద్దకు వచ్చిన స్వామి వారిని కర్పూర హారతితో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ వెంకటనరసింహులు

**సోమల,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమల మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎస్ఐ వెంకట నరసింహులు ఆధ్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు ఎస్పీ ఆదేశాలతో మండల పరిధిలో తనిఖీలు చేపట్టారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పయాజ్ ఉద్దీన్, చెంగళ్రాయప్ప, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవను గుర్తించి సన్మానం

**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుపతి కోర్టులో అడ్వకేట్‌గా పనిచేస్తున్నఎన్ రేవతి. ఏవి మహాలక్ష్మి ఇద్దరు మహిళల సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వారిని ఘనంగా సన్మానించారు.. తిరుపతి కోర్టులో లీగల్ సర్వీస్ లో ఫ్రీగా భార్యాభర్తలు కలపడం అనేక కేసుల్లో టెన్ ఇయర్స్ పై ఉండిన వాటిని విడిపోయిన వాళ్లను జంటలను అనేకమందిని కలపడం జరిగిందని, అదేవిధంగా వెనకబడిన బలహీనవర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వాళ్లకు ఫ్రీగా అన్నదానం చేయడం అలాగే బడి పిల్లలకు బుక్స్ పెన్ను ఫ్రీగా అందించడం ఇలాంటి అనేక కార్యక్రమాలను చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం వారిని గుర్తించి మేమేంటోళ్లు అందజేసి దృశ్యాలు వాళ్ళు కప్పి ఘనంగా సన్మానించాలని తెలిపారు .

